ప్రమాదకరంగా ఎన్‌హెచ్-63..

- రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా చెట్ల పొదలు
- ప్రమాదకరంగా గుంతలు, కల్వర్టులు
- పట్టించుకోని అధికారులు

ముల్కల్ల శివారులో రోడ్డు పైకి వచ్చిన ముళ్ల పొదలు, చెట్లు

ముల్కల్ల వద్ద రోడ్డు పక్కన ప్రమాదకరంగా కల్వర్టు

గుడిపేటలో రోడ్డు పక్కన మట్టి లేక పోవడంతో ప్రమాదకరంగా ఉన్న గుంత

హాజీపూర్, ఫిబ్రవరి 4 : హాజీపూర్ మండలంలోని వేంపల్లి, ముల్కల్ల, రాపల్లి, దొనబండ గ్రామాల మీదుగా వెళ్లే జాతీయ రహదారి- 63 అస్తవ్యస్తంగా మారింది. వేంపల్లి శివారు నుంచి రోడ్డుకు ఇరువైపులా ముళ్లు, చెట్ల పొదలు రాకపోకలకు అడ్డుగా మారి రహదారి ఇరుకుగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముల్కల్ల గ్రామంలో తాగునీటి పైప్‌లైన్‌ను రోడ్డుకు అవతలి వైపునకు వేసేందుకు రోడ్డును తవ్వి గుంతను తీసి పైప్‌లైన్‌ను వేశారు. అధికారులు గుంతను సక్రమంగా పూడ్చక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీన్ని గమనించిన మాజీ జడ్పీటీసీ పుస్కూరి శిల్ప-శ్రీనివాస్ రావు దంపతులు తమ సొంత ఖర్చులతో సిమెంట్, కంకర వేయించి గుంతను మూసి వేయించారు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ముల్కల్ల సర్పంచ్ మంచాల శ్రీనివాస్ కారులో వెళ్తూ ఈ గుంతలో పడడంతో పల్టీకొట్టింది. ఆ ప్రాంతంలో దాదాపు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి గాయాలతో బయటపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్ల పొదలను తొలగించాలని, గుంతలను పూడ్చాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

వేంపల్లి శివారులో రోడ్డు పైకి వచ్చిన ముళ్ల పొదలు, చెట్లు

'సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు'

కాసిపేట, ఫిబ్రవరి 4 : సింగరేణిలో రాజకీయ జోక్యం తగదని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా తండ్రులు అన్‌ఫిట్ అయి కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్లు ఫిట్ అయి పెండింగ్‌లో ఉన్న సుమారు 400 మంది డిపెండింగ్ ఉద్యోగాలను పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. ఏరియా జీఎం కార్యాలయాల వద్ద ఇచ్చే ఉద్యోగ నియామక పత్రాలను యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం కలిసి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యంతో వీరిని హైదరాబాద్ పిలిపించి ఉద్యోగాలను కల్పించి ఇచ్చినట్లుగా మంత్రుల చేతుల మీదుగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే నియామక ప త్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వేమనపల్లి, ఫిబ్రవరి 4 : వేమనపల్లి మండలంలో సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పర్యటించనున్నట్లు మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత ఎంపీటీసీ ఆర్ సంతోష్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్ అలీ ఆదివారం తెలిపారు. చామనపల్లి వాగు పై బ్రిడ్జి పనులను ప్రారంభిస్తారని, అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.

యోగా, కరాటే పోటీలు ప్రారంభం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4:కాకా వెంకటస్వామి స్మారకార్థం పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి యోగా, కరాటే పోటీలను బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గడ్డం వంశీకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All
తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి 1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బాధిత కుటుంబాలకు మాజీ విప్ పరామర్శ

రాం బుచ్చమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ విప్ బాల్క సుమన్, బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, ఫిబ్రవరి 4: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు బర్ల సదానందం తండ్రి బర్ల రుక్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను శనివారం రాత్రి బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ పరామర్శించారు. చిత్రపటం వద్ద నివాళులర్పించారు. స్థానిక ఒకటో జోన్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అందె శ్రీకాంత్ నానమ్మ అందె లక్ష్మి ఇటీవల మరణించారు. కుటుంబ సభ్యులను బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులతో కలిసి మాజీ విప్ బాల్క సుమన్ పరామర్శించారు. స్థానిక రెండవ జోన్ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు రాం సురేశ్ తల్లి బుచ్చమ్మ ఇటీవల మరణించగా చిత్ర పటం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మూడవ జోన్ కాలనీలో ఇటీవల మరణించిన మేకల తిరుపతి చిత్రపటం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక చిన్న మసీద్ ఏరియాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోగరి వెంకన్న తల్లి తోగరి కమలమ్మ అనారోగ్యానికి గురై కోలుకుంటుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్ ఇంటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వేల్పుల రవి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, ఈశ్వర్, బిల్లా మాధవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ అబ్బాస్, మద్దిశంకర్, వైద్యం ప్రసాద్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు విరుగురాల వికాస్, సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి తరలిన నాయకులు

విస్తృత స్థాయి సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, ఫిబ్రవరి 4: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన క్యాతన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి చెన్నూర్ పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు తరలివెళ్లారు. వీరంతా ప్రత్యేక వాహనాల్లో సమావేశానికి తరలివెళ్లారు. పట్టణం నుంచి కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, దోమకొండ అనిల్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, పలువురు నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ తరలివెళ్లారు.

క్రీడలతో మానసికోల్లాసం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4: క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్, యువనాయకుడు గడ్డం వంశీకృష్ణ అన్నారు. కాకా వెంకటస్వామి స్మారకార్థం పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్‌లో నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వారు బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

సమ్మక్క-సారలమ్మ 'ఎత్తు బంగారం' సందడి

మంచిర్యాల ఏసీసీ : జిల్లా కేంద్రంలో బెల్లం(బంగారం) తూకం వేస్తున్న భక్తులు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 4: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం బెల్లం దుకాణాలన్నీ సమ్మక్క-సారలమ్మ భక్తులతో కిటకిటలాడాయి. ముందుగా ఇండ్లల్లో వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి ఎత్తు బంగారం (బెల్లం) కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు. దీంతో జిల్లా కేంద్రంలో దుకాణాల పండుగ వాతావరణం నెలకొన్నది.

జోరుగా బెల్లం విక్రయాలు..

జిల్లా కేంద్రంలో గోదావరి సమీపంలో జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్ ప్రాంతాల నుంచి బెల్లం నిల్వలను వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. కిలో బెల్లానికి రూ.37 నుంచి రూ.45 వరకు విక్రయిస్తున్నారు.

మందమర్రి కోల్‌బెల్ట్ ప్రాంతంలో..

మందమర్రి, ఫిబ్రవరి 4: సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో సమ్మక్క-సారలమ్మ జాతర సందడి జోరందుకున్నది. ఆదివారం మంచి రోజు కావడంతో కోల్‌బెల్ట్ ప్రాంతాలైన మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, సోమగూడెం, బెల్లంపల్లి పట్టణాల్లో అనేక మంది భక్తులు ఇండ్లలో పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఎత్తు బంగారం(బెల్లం) తూకం వేసి కొనుగోలు చేశారు. దుకాణాల వద్ద సందడి నెలకొన్నది.


మందమర్రిలో బెల్లం(బంగారం) తూకం వేస్తున్న భక్తులు

'సాల్లేటి రాజిరెడ్డి మృతి తీరని లోటు'

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4 : రాజా విద్యానికేతన్ వ్యవస్థాపకుడు సాల్లేటి రాజిరెడ్డి మృతి విద్యార్థులకు తీరని లోటని ఆ పాఠశాల 2005-06 విద్యాసంవత్సరం పూర్వవిద్యార్థులు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజిరెడ్డి స్మారకార్థం ఆదివారం అమ్మ ఒడి ఎన్జీవో ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, అమ్మ ఒడి ఎన్జీవో బ్రాంచ్ మేనేజర్ హన్మాండ్ల మధుకర్, సభ్యులు హన్మాండ్ల సువర్ణ, నారాయణ, రంగ సురేశ్, మేదరి రవి, బియ్యాల ఉపేందర్, సిద్ధమల్ల రఘు, చెందుపట్ల లింగమూర్తి, యూసుఫ్, శివ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బోలేరో వాహనం బోల్తా

భీమారం, ఫిబ్రవరి 4 : బోలేరో వాహనం బోల్తా కొట్టిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. బాధితుడు ముల్కల తిరుపతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జైపూర్ మండల కేంద్రంలో గ్యాస్ లోడ్ వేసుకుని మహాదేవాపూర్‌లోని అన్నారం గ్రామానికి వెళ్తుండగా భీమారం కస్తూర్బా పాఠశాల పిల్లలు రోడ్డు దాటుతున్నారని వారిని తప్పించబోయి చెట్టును ఢీ కొట్టినట్లు బాధితుడు తెలిపాడు. ఈ ప్రమాదంలో తనకు ఎలాంటి గాయాలు కాలేదని బాధితుడు తిరుపతి తెలిపారు.

నేటి నుంచి ఉర్సు

- రెండు రోజుల పాటు వేడుకలు

ఉర్సు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 4 : చెన్నూర్ పట్టణంలోని పెద్ద మసీదు వెనుక ఉన్న దర్గా వద్ద రెండు రోజుల పాటు నిర్వహించే హజ్రత్ సయ్యద్ షా బాబా రహిమతుల్లా అలై ఉర్సు సోమవారం నుంచి ప్రారంభం కానుంది. మొదటి రోజు గంధం, రెండో రోజు ఉర్సుగా నిర్వహిస్తారు. ఉత్సవ కమిటీ సభ్యుల నేతృత్వంలో పెద్ద మసీదు వెనుక ఉన్న దర్గాను రంగులతో అందంగా ముస్తాబు చేశారు. ఏర్పాట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కమిటీ సభ్యులు పరిశీలించారు. రెండు రోజుల పాటు రాత్రి కవ్వాలీ నిర్వహిస్తారు. చుట్టు పక్కల మండలాలు, పొరుగున ఉన్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రాంతాల నుంచి మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

అగ్ని ప్రమాద బాధితుడికి సాయం

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్

కోటపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని జనగామకు చెందిన చెన్నూరి పోచం ఇల్లు కాలిపోగా లక్ష్మణ్ గౌడ్ యవసేన ఆధ్వర్యంలో విరాళంగా సేకరించిన రూ.19 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. పోచంను ఆదుకునేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు

పద్మశాలీ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలీ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పద్మశాలీ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు వనం సత్యం మాట్లాడుతూ పద్మశాలీ సంఘం భవనం, నిధుల మంజూరు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాట్లు, తదితర సమస్యలను విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు. జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంక్షేమ సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ప్రారంభిస్తున్న చెన్నూర్ శాసన సభ్యుడు వివేక్ వెంకటస్వామి

ఇంటిపైనే వైర్లు.. అర చేతిలో ప్రాణాలు..!

నెన్నెల మండలం కుష్నపల్లిలోని జడ్పీ హైస్కూల్ సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన రైతు తైదల శంకర్ ఇల్లు కట్టుకున్నాడు. ఇంటిపై నుంచి గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యే మెయిన్ లైన్ వైర్లు వెళ్లడంతో ఇబ్బంది పడుతున్నాడు. ఇల్లు కట్టక ముందే అధికారులకు తెలిపినా వైర్లను తొలగించలేదు. చేసేదేమీ లేక తీగలకు ప్లాస్టిక్ పైపులు తొడిగి ఇల్లు కట్టుకున్నాడు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రమాదంగా ఉన్న తీగలు, స్తంభాలను తొలగించాలని కేసీఆర్ ప్రభుత్వం ఆదేశించింది. అయినా వైర్లను తొలగించలేదు. వైర్లు మరింత కిందికి వేలాడుతుండడంతో రెండు కర్రలను ఊతంగా పెట్టి ప్రమాదం జరగకుండా చూసుకుంటున్నాడు. ఈదురు గాలులు వీచినప్పుడు వైర్లు ఇంటి మీద పడితే ప్రాణాలు పోయేలా ఉన్నాయని బాధితుడు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తొలగించాలని వేడుకుంటున్నాడు.

-నెన్నెల, ఫిబ్రవరి 4

ప్రతి కార్యకర్తకూ అండగా బీఆర్ఎస్

ఇన్సూరెన్స్ చెక్కును అందిస్తున్న మాజీ విప్ బాల్క సుమన్

భీమారం/రామకృష్ణాపూర్, జనవరి 4 : ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. భీమారం మండలంలోని ఎస్టీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బానోత్ రఘుపతి నాయక్ ఇటీవల ఇంట్లో విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఇన్సూరెన్స్ ఉండడంతో వారి కుమారుడు బానోత్ దేవేందర్‌కు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి క్యాతన్‌పల్లిలోని నివాసంలో ఆదివారం అందించారు. పార్టీని నమ్ముకున్న వారికి ఎన్నడూ బీఆర్ఎస్ అన్యాయం చేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూక్యా రాజ్‌కుమార్ నాయక్, జలంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చిత్రకళా పోటీలో ప్రతిభ

హాస్య నటుడు బ్రహ్మానందం చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న ప్రణవదీప్తి

లక్షెట్టిపేట, ఫిబ్రవరి4: హాస్య బ్రహ్మ బ్రహ్మానందం పుట్టిన రోజును పురస్కరించుకొని సాగంటి ఆర్ట్ అకాడమీ హన్మకొండ జాతీయ స్థాయిలో నిర్వహించిన పద్మశ్రీ బ్రహ్మానందం పోర్ట్రయిట్ చాలెంజ్ పోటీల్లో లక్షెట్టిపేట పట్టణానికి చెందిన యువతి నూటెంకి ప్రణవ దీప్తి డ్రాయింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో అకాడమీ చైర్మన్ సాగంటి మంజుల, కళాయజ్ఞ శేషబ్రహ్మం సమక్షంలో పద్మశ్రీ బ్రహ్మానందం చేతుల మీదుగా బహుమతి స్వీకరించారు.

కీర్తనకు ద్వితీయ స్థానం..

బహుమతి అందుకుంటున్న కీర్తన

మండలంలోని పెద్దంపేటకు చెందిన మేడారపు కీర్తనకు డ్రాయింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి పొందినట్లు దొనబండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ సాగంటి మంజుల తదితరులున్నారు.

కాసిపేట వాసికి మహా నంది పురస్కారం

అవార్డు అందుకుంటున్న భూంపల్లి సాయిరామాచార్యులు

కాసిపేట, ఫిబ్రవరి 4 : కాసిపేట మండల కేంద్రానికి భూంపల్లి సాయి రామాచార్యులు వాస్తు, జోతిష్య పురోహిత రంగంలో తెలుగు వెలుగు మహా నంది జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం వరంగల్ టీవీఎన్జీవో భవన్‌లో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూంపల్లి సాయి రామాచార్యులకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అవార్డును పలువురు ప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించారు.

సాహిత్య, విద్యా రంగంలో..

పురస్కారం అందుకుంటున్న డా.నూతి అభిలాష్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 4: మంచిర్యాల పట్టణం రామ్‌నగర్‌కు చెందిన డా.నూతి అభిలాష్‌కు సాహిత్య, విద్యా రంగంలో విశిష్టమైన సేవలను అందించినందుకు తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం లభించింది. ఆదివారం హన్మకొండలోని టీఎన్జీవో భవన్‌లో యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాలు-2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ వెస్ట్ జోన్ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కే ఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొనగా వారి చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని తీసుకున్నట్లు నూతి అభిలాష్ పేర్కొన్నారు.

ఆదివాసీ మాజీ సర్పంచులకు సన్మానం


మాజీ సర్పంచులను సన్మానిస్తున్న తుడుందెబ్బ నాయకులు

కాసిపేట, ఫిబ్రవరి 4 : కాసిపేట మండలంలోని దేవాపూర్ మహిళా సమాఖ్య భవనంలో ఆదివారం తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని ఆదివాసీ తాజా మాజీ సర్పంచులను సన్మానించారు. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఆడె జంగు, పెంద్రం కవిత, పెంద్రం రాజు, కుడిమేత లక్ష్మిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ గౌరవాధ్యక్షుడు ఆత్రం జంగు, అధ్యక్షుడు సంద్ర భూమయ్య, ఏఎస్‌యూ ప్రధాన కార్యదర్శి వెడ్మ కిషన్, నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్ముల బాపు, నాగేశ్వర్, సోయం సూరు, సిడం రాందాస్, కనక గోవర్ధన్, మడావి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్‌లో చేరిన ఐఎన్‌టీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఐఎన్‌టీయూసీ నాయకులు ఆదివారం బీఎంఎస్‌లో చేరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు చాట్ల అశోక్, కట్ట ఈశ్వరాచారి బీఎంఎస్ భవన్‌లో ఉపాధ్యక్షుడు వీ. కృష్ణారెడ్డి, కార్యదర్శి పీ.మాధవ నాయక్ సమక్షంలో బీఎంఎస్‌లో చేరారు.